# నగరంలో ఫిష్ మార్కెట్

- ఎకరం జాగాలో రూ. 50లక్షలతో నిర్మాణం..
- నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత
- సమీకృత మత్స్య అభివృద్ధి పథకంపై అవగాహన సదస్సు
- లబ్ధిదారులకు వాహనాలు, సామగ్రి పంపిణీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ కల్వకుంట్ల కవిత



హాజరైన మత్స్యకారులు

నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి: పేదరి కానికి కులం, మతం ఉండదని, పేదలను ఆర్థి కంగా ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ విశేషంగా కృషి చేస్తున్నారని నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురు వారం కలెక్టరేట్ మైదానంలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నగరంలో ఎకరం జాగాలో రూ. 50లక్షలతో ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామని ఆమె ఈ సందర్భంగా ప్రకటిం చారు. ఇప్పటికే హైమదీబజార్‌లో మాంసాహారం, మటన్, చేపల కోసం ఓ మార్కెట్‌ను ఏర్పాటు చేసినప్పటికీ ప్రత్యేకంగా చేపల విక్రయాల కోసం ఎకరం జాగాలో మరో ఫిష్ మార్కెట్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. గంగపుత్రుల కుల భవనం కోసం ఇప్పటికే అర్సపల్లిలో ఉన్న స్థలంలో అవకాశం మేర భవనం నిర్మించేందుకు నిధులు కేటాయిస్తానని ప్రకటించారు. సీఎం కేసీఆర్ ఎన్ని కలలు కన్నా ఆ కలలు నిజం కావాలంటే అధికా రులు పగలు, రాత్రి కష్టపడాలని, ఆ విధంగా కష్ట పడడంతోనే మత్స్య కార్మికుల ప్రేమను పొందారని న్నారు. పేదరికానికి కులం, మతం అనేది ఏది ఉండదని సీఎం కేసీఆర్ ఎప్పుడూ ఇదే మాటను చెబుతారని తెలిపారు. పేద వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. దాని కోసమే ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో ఏ కార్యక్రమాలు చేసినా పెద్ద ఎత్తున ప్రజల దగ్గరికి చేరే విధంగా రూపొందిస్తున్నామని వివరించారు.

**చేపలను ఎగుమతి చేయడమే లక్ష్యం..**

రాష్ట్రం నుంచి దాదాపు పది నుంచి 11 లక్షల టన్నుల చేప పిల్లలను తెలంగాణ నుంచి ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నా రని అన్నారు. మన అవసరాలకే కాకుండా పక్క రాష్ట్రాలకు, ఇతర దేశాలకు పంపే స్థాయికి మన మత్స్య కార్మికులు ఎదిగేందుకు ఆ దిశగా సీఎం కృషి చేస్తున్నారని వివరించారు. సీఎం కేసీఆర్ మత్స్య శాఖకు సంబంధించి అన్ని విషయాలను ప్రధానికి వివరించడంతో జాతీయ స్థాయిలో ఒక మత్స్య పారిశ్రామిక శాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో కూడా మనకు పెద్ద ఎత్తున లాభం జరుగుతుందని ఎంపీ తెలిపారు.

**మన పథకాలు దేశానికే ఆదర్శం..**

రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షే మ పథకాలతో జరుగుతున్న అభి వృద్ధి చూసి జాతీయ స్థాయిలో ప్రవే శపెట్టే విధంగా ప్రయత్నం చేస్తున్నామని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో రైతుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు కేంద్ర ప్రభుత్వానికే దిక్సూ చిగా నిలిచాయని వివరించారు. రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన రైతుబంధు పథకాన్ని కేంద్రం అమలు చేసేం దుకు సంకల్పించడంతో దేశవ్యాప్తంగా ఉన్న రైతు లకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదే విధంగా గంగపుత్రులకు కూడా న్యాయం జరుగుతుందనే విశ్వాసం ఉందని తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రతి ఒక్క పథకంపై ఇవాళ దేశం మొత్తం మాట్లాడుకుంటున్నారని వివరించారు. ఇలా ప్రతి ఒక్క పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలి పారు. ఈ రోజు రూ. 30 కోట్ల సామగ్రి పంపి ణీ చేస్తే అందులో రూ. 7 కోట్లు గంగపుత్రులు పెట్టుకుంటే రూ.23 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మత్స్యకారు లకు మొత్తం కోటి రూపాయలు బడ్జెట్ ఉంటే ఇవాళ కేవలం ఒక నిజామాబాద్ జిల్లాకే రూ. 23 కోట్లు ప్రభుత్వం నుంచి వస్తున్నాయంటే తెరాస ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవాలన్నారు.



లబ్ధిదారునికి వాహన తాళాలు అందజేస్తున్న ఎంపీ

**అన్ని కులాల గురించి ఆలోచించే కేసీఆర్..**

ఇది వరకు ఉన్న రాజకీయ పార్టీలు, నాయకులు కులాలను విడగొట్టి వాటితో రాజకీయాలు చేసి లబ్ధి పొందే ప్రయత్నం చేశారన్నారు. సీఎం కేసీఆర్ మాత్రం అన్ని కులాల వారు బాగుపడాలన్న ఆలో చనతో పని చేస్తున్నారని ఎంపీ కవిత తెలిపారు. జిల్లాలో మహిళా పారిశ్రామిక సంఘాలు, మహిళా మత్స్యకారుల సంఘాలు తక్కువగా ఉన్నాయని, వాటికి ఇప్పటివరకు రివాల్వింగ్ ఫండ్‌ను తొలి సారి ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. నిజామా బాద్ జిల్లాలోనే చేప పిల్లల ఉత్పత్తి చేసే కేంద్రాలు ఉండాల్సిన అవసరమున్నదని, వాటిని ఇంకా పెంచుతామని తెలిపారు. మనందరం కలిసి సంపదను పెంచుకొని, మరింత సంపదను సృష్టిం చడానికి తెలంగాణలో ఒక నీలి విప్లవం తీసుకొస్తు న్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వీజీగౌడ్, నగర మేయర్ ఆకుల సుజాత, జిల్లా మత్స్య పారి శ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పట్టికొండ సాయిబాబా, జేసీ వెంకటేశ్వర్లు, ఐడీసీ చైర్మన్ లోకసానీ ప్రవీణ్ గద్దం సుమనారెడ్డి, సుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు బట్టు సాయిలు, బట్టు సరేందర్, గంగాధర్, లోమేడి లక్ష్మణ్, ఎంపీ పీలు, కార్పొరేటర్లు విశాలినిరెడ్డి, శ్రీవాణి, సూదం లక్ష్మి, టీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్‌రావు, బీసీ సీఏ అర్బన్ అధ్యక్షుడు నవీన్, రాష్ట్ర కార్యదర్శి తారిఖ్ అన్సారీ, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ఈగ గంగారెడ్డి, ఏపీ రాజారాం, టీఎన్‌జీవో పూర్ణచందర్, ఎమ్మార్వో రాజ్యలక్ష్మీ టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**రూ.30కోట్ల విలువైన వాహనాలు, పరికరాల పంపిణీ**

కలెక్టరేట్: నగరంలోని కలెక్టరేట్ గ్రౌండ్‌లో నిర్వ హించిన సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అవ గాహన సదస్సు అనంతరం లబ్ధిదారులకు రూ. 30 కోట్ల విలువైన ద్విచక్రవాహనాలు, లగేజ్ ఆటోలు, వలలు, క్రేట్స్, చేపల అమ్మకాల కియోస్కులు, మహిళామత్స్యకారులకు రివాల్వింగ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఎంపీ కల్వకుంట్ల కవిత పంపిణీ చేశారు.

శ్రీగురుదత్త
... సభ ఇందూరు టను, నిజామాబాద్.